విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : శుక్రవారం సా॥ 4-55
సహరీ : శనివారం ఉ॥ 06-20

చిరుధాన్యాలపై అవగాహన కల్పించాలి : పీడీ సువర్ణ

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రతిరోజు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు ఉపయోగిం చడంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చుననే విషయాన్ని తల్లులకు అవగాహన కల్పించాలని స్త్రీ సంక్షేమ శాఖ కృష్ణా జిల్లా పీడీ ఎస్.సువర్ణ సూచించారు. మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో గురువారం నిర్వహించిన 'పోషన్ పక్వాడా' అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని తల్లులకు, గర్భవతులకు, అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల ప్రాధాన్యతను ప్రాముఖ్యతను కూడా వివరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల తయారీల ప్రదర్శనలను ప్రారంభిం చి అంగన్వాడీ కార్యకర్తలను అభినందించారు. ఈ ప్రాజెక్టు పరిధిలోని మొవ్వ, ఘంటసాల, చల్లపల్లి మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహించిన ఈ సమావేశంలో సిడిపిఓ పి. భానుమతి, తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, పీ.హెచ్.సి. వైద్యునిపుణులు డాక్టర్ ఎం వేద రాజ్, డాక్టర్ సిహెచ్ రాజేశ్వరి, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ వి మంజుల, జి కృష్ణవేణి,గ్రామ ,సర్పంచి తూము పూర్ణచంద్రరావు, సి హెచ్ ఓ డి శంకర్రావు, సిసి పీ పుష్పలత, సూపర్వైజర్స్ అబ్దుల్ సలీ మున్నీసా, విశ్రాంతమ్మ, డి.మేరీ, నాగమణి, ఏఎస్ కళ్యాణి, జి ఎం ఎస్ కె (మహిళా పోలీసు) ఏ రేవతి, కే కవిత తదితరులు పాల్గొన్నారు.

నూరుశాతం ఆధార్ అప్‌డేట్ చేయాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఆధార్ డాక్యుమెంట్‌కు సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు 55 శాతం అప్‌డేట్ జరిగిందని, నూరుశాతం జరగాలన్నారు. ఈ అంశంపై వచ్చే వారం సమీక్షిస్తామని కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్. జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి స్కూల్ ఎడ్యుకేషన్, అనీమియా, గడప గడపకు మన ప్రభుత్వం, స్పందన, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు తదితర అంశాలపై అమరావతి సచివాలయం నుండి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్లో పాల్గొని జిల్లా ప్రగతి వివరించారు. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలకు సంబంధించి గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలలో అనీమియా నివారణకు, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలన్నారు. జిల్లాలో డ్రాప్ వుట్స్‌గా గుర్తించిన పిల్లలను పాఠశాలల్లో చేర్పించుటకు, తద్వారా డ్రాప్ వుట్స్ తగ్గించుటకు కృషి చేయాలన్నారు. నాడు - నేడు కింద జిల్లాలో రెండవ దశలో చేపట్టిన పాఠశాలల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, ఆయా పాఠశాలల్లో బాలికలకు టాయిలెట్స్ నిర్మాణాలు పూర్తి చేసిన వాటిని వినియోగంలోకి తేవాలన్నారు. జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకం అమలుకు సంబంధించి జిల్లాలో మొత్తం 1366 పాఠశాలల్లో 1166 పాఠశాలల్లో 95 శాతంకు పైగా విద్యార్థులు, 145 పాఠశాలల్లో 80-95 శాతం మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం స్వీకరిస్తున్నారని, 80 శాతం కంటే తక్కువ తీసుకుంటున్న పాఠశాలలు 55 ఉన్నాయని, ప్రభుత్వం అందిస్తున్న పోషకాల విలువతో కూడిన మధ్యాహ్న భోజనం నూరు శాతం విద్యార్థులు స్వీకరించేలా చూడాలన్నారు. ఈ నెల 21 నుండి మధ్యాహ్న భోజనంలో చేర్చిన రాగిజావ ప్రతి పాఠశాలలో వారానికి మూడు రోజులు (మంగళ, గురు, శని) చొప్పున ఉదయం పూట ఇంటర్‌వెల్‌లో అందించాలని, చిక్కీ సాయంత్రం స్కూలు సమయం ముగిసే సమయంలో అందించాలని అన్నారు. పదవ తరగతి పరీక్షలు ఏప్రిల్ 3న ప్రారంభం కానున్న దృష్ట్యా పటిష్టవంతమైన ఏర్పాట్లు చేయాలని, అవసరమైన సిబ్బందిని నియమించాలని, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ను ఏర్పాటు చేయాలన్నారు. విద్యా హక్కు చట్టం ప్రైవేట్ పాఠశాలల్లో నూరు శాతం అమలు చేయుటకు కృషి చేయాలన్నారు. స్పందన అర్జీల పరిష్కారానికి సంబంధించి ఈనెల 8 నుండి 21వ తేదీ వరకు రీఓపెన్ కేసులు 7 శాతం వచ్చాయని, దీనిని బాగా తగ్గించి జీరో చేయాలన్నారు. గడువు దాటినవి ఏమీ లేవన్నారు. జిల్లాలో ఈనెల 27, 28, 29 తేదీలలో ఆధార్ డాక్యుమెంట్ అప్డేషన్ కోసం స్పెషల్ క్యాంపులు నిర్వహించాలన్నారు. 0-6 మధ్య వయస్సు పిల్లలకు తప్పనిసరిగా ఆధార్ నమోదు చేయాలన్నారు. జగనన్న కాలనీలలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, ఉగాదికి నిర్దేశించిన గృహ నిర్మాణాల లక్ష్యం పూర్తి చేయాలన్నారు. డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, డిఎంఅండ్ హెచ్ ఓ డా. గీతాబాయి, డి ఈఓ తాహెరా సుల్తానా, ఐసిడిఎస్ పీడీ ఎస్.సువర్ణ, డిఎల్డిఓ సుబ్బారావు, సిపిఓ వై. శ్రీలత, డిఆర్డిఏ పీడీ పిఎస్ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా పంచుమర్తి గెలుపు

వైసీపీకి ఇక అన్నీ ఓటములే : రావి

విశాలాంధ్ర-గుడివాడ : ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలుపొందిన పంచుమర్తి అనురాధ గెలుపుతో వైసీపీకి అన్నీ ఓటములు తప్పవని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో టిడిపి ఎమ్మెల్సీగా గెలుపొందిన పంచుమర్తి అనురాధకు శుభాకాంక్షలు తెలుపుతు టిడిపి శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మిఠాయిలు పంచుతూ, బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, జబీన్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్ల పంపిణీ ఆగితే రాజీనామా చేస్తానన్న కొడాలి.. నీ రాజీనామా ఎక్కడ : రావి

గుడివాడ ప్రజలకు టిడ్కో ఇల్లు జగనన్న పుట్టినరోజుకు పంపిణీ చేయకపోతే రాజీనామా చేస్తానన్న మాజీ మంత్రి కొడాలి నాని.. నీ రాజీనామా ఎక్కడ అని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రావి మాట్లాడుతూ గతంలో గుడివాడ వచ్చినప్పుడు సీఎం జగన్ టిడ్కో ఇళ్లను ఉచితంగా ఇచ్చి రూ.1తో రిజిస్ట్రేషన్ చేసిన ఇస్తానని నేడు బ్యాంక్‌ల నుండి ఒక్కోక లబ్ధిదారుల దగ్గర నుండి రూ.3లక్షల వరకు వసువులు చేస్తున్నారన్నారు. మాజీ మంత్రి కొడాలి నాని అయితే జగన్‌మోహనరెడ్డి పుట్టినరోజున అక్టోబర్, డిశెంబర్, ఉగాది అన్నావు, ఇల్లు పంపిణీ చేయకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటాని చెప్పావు, ఎక్కడ నీ రాజీనామా అని ప్రశ్నించారు. నేడు ఉగాది దాటిపోయిన ఎందు టిడ్కో గృహాలు పంపిణీ చేయలేదన్నారు. తమ హయంలో 8912 మంది లబ్ధిదారులను కేంద్ర ప్రభుత్వ నిభందనల ప్రకారం ఎంపిక చేసి 95 శాతం ఇల్లు పూర్తి చేశామన్నారు. నేడు కావాలని 8912 మంది లబ్ధిదారులో కొంత మందిని మార్పు చేయాలని చూస్తునవన్నారు. అలా నీవు నీ అనుమాయులు చేస్తే చూస్తు ఉరుకోమాని లబ్ధిదారులతో కలసి తీవ్రస్థాయిలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ,రూరల్ మండలల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, అసిలేటి నిర్మల, పంద్రాజు సాంబశివరావు, కంచర్ల సుధాకర్, నీరుడు సురేష్, అడుసుమిల్లి శ్రీనివాసరవావు, తదితరులు పాల్గొన్నారు.

నాట్యకళాకారులకు సీఎం అభినందనలు

నాట్యాన్ని ప్రదర్శించిన కళాకారులు, నాట్యగురువును సత్కరిస్తున్న సీఎం జగన్

విశాలాంధ్ర-కూచిపూడి : ఉగాది వేడుకలలో భాగంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో "పరిపాలన సంస్కరణలు"పై తన విద్యార్థినిలు ప్రదర్శించిన కూచిపూడి నృత్యరూపకానికి ప్రశంసలు, లభించాయని నృత్య దర్శకులైన పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళాపీఠం ఉప ప్రధానాచార్యులు డాక్టర్ చింతా రవిబాలకృష్ణ తెలిపారు. సాంస్కృతిక శాఖ పర్యవేక్షణలో కొనసాగిన నృత్య రూపకం ద్వారా ప్రభుత్వం కొనసాగిస్తున్న 14 అంశాలపై పరిపాలన సంస్కరణలు ప్రజలకు తెలియపరిచినట్లు ఆయన వివరించారు. తనతో పాటు కళాకారిణిలు లంక సాయినాగ సుస్మిత, దాట్ల శ్రీసాయి వర్షిత వర్మ, పెదపూడి నాగశ్రీ ప్రవల్లిక, విష్ణుభట్ల పూర్ణ లలిత, బుర్ర కృష్ణ సునంద శ్రీయ, పెద్దింటి జ్ఞాత్రిక లక్ష్మి, నూరుకుర్తి యశ శ్రీ, జల్లూరి శరణ్య, కలగర నవ్య, పోతురాజు శ్రావ్య గ్రీష్మలను ముఖ్యమంత్రి దంపతులు తిలకించిసాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సెల్వమణి, సాంస్కృతిక శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో అభినందించి సత్కరించటం సువర్ణాక్షరాలతో లెక్కించుకోతగ్గసంఘటనని తెలిపారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అవనిగడ్డ : హైదరాబాద్ కుకట్‌పల్లిలో నివాసం ఉంటున్న పేద విద్యార్థికి చైల్డ్ హుడ్ సోషల్ సర్వీసు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. కుకట్‌పల్లిలో 5వ తరగతి చదువుతున్న సాయి కుమారుడు మణికంఠకు రూ.15 వేల నగదు సాయాన్ని అధ్యక్షులు తల్లిదండ్రులైన మత్తి గోవర్ధనమ్మ, సీతారామయ్య అందచేశారు. ఈ కార్యక్రమంలోజమ్మలమడక భాస్కరశర్మ, మధుసుధనరావు, రాజేష్, కూనపరెడ్డి శ్రీనివాసరావు, డాక్టర్ స్టార్ రావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో పంచాంగాల ఆవిష్కరణలు.

విశాలాంధ్ర-కూచిపూడి : శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది సందర్భంగా దేవాలయాలలో పంచాంగ శ్రవణాలు నిర్వహించారు. మొవ్వ మండలంలోని భట్ల పెనుమర్రు శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్, కూచిపూడి రోటరీక్లబ్‌అధ్యక్షులు భట్ల పెనుమర్తి వెంకట రామ శేష సాయి సారధ్యంలో బుధవారం పాలకమండలి సభ్యులు పంచాంగాలను ఆవిష్కరించారు. కూచిపూడి లోని శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పాలకమండలి ఆధ్వర్యంలో రామకృష్ణమాచార్య ఆధ్వర్యంలో పంచాంగపఠనం నిర్వహించారు.

బాబు జగజ్జీవన్‌రావు విగ్రహానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-పమిడిముక్కల : మామిళ్ళపల్లి పంచాయతీ శివారు గండ్రపువాని గూడెంలో మాజీ ఉప ప్రధాని బాబు జగజీవనరావు విగ్రహానికి ప్రజాప్రతినిధులు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అముదాలపల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జగజీవన రావు సేవలు మరువలేనివి మనమందరం ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ యలమంచిలి గణేష్‌బాబు వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్ అక్కినేని సతీష్ గొరికిపూడి బుజ్జి జీ.వెంకటేశ్వర రావు మారపాక మహేష్ గండ్రపు సీమయ్య బి.నాగరాజు కె.రవి పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రశ్నార్థకంగా మారిన ప్రజాస్వామ్యం : అంబటి

కలెక్టర్ ఢిల్లీరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : పత్రికా స్వేచ్ఛ లేనప్పుడు ప్రజా స్వామ్య మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు అంబటి ఆంజనేయులు తెలిపారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో గురువారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో "సేవ్ జర్నలిజం డే" కార్యక్రమం నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంబటి మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛలేనప్పుడు ప్రజా స్వామ్యమనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. గతంలోని యాజమాన్యాలు పత్రిక ఎడిటర్‌కు పూర్తి స్వేచ్ఛ ఉండేదని, అందువల్ల ప్రజాసమస్యలపై జర్నలిస్టులు స్పందించడంతోపాటు సమాజానికి అవసరమైన వార్తలు వెలుగుచూసేవని, ప్రభుత్వం చేసే ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టే వారన్నారు. అలాగే జర్నలిస్టులపై యాడ్స్ బాధ్యతను బలంగా మోపడంతో జర్నలిస్టులు ప్రజాస్వామ్యయుతంగా ప్రభుత్వం చేసే అరాచకాలను ప్రస్ఫుటంగా రాయలేక పోతున్నారన్నారు. ప్రభుత్వాలు చేసే అవినీతి, అక్రమాలను ఎత్తిచూపితే జర్నలిస్టులపై దేశద్రోహం వంటి చట్టాలను ప్రయోగించడం ఆపేయాలని డిమాండ్ చేశారు. మీడియాపై జరిగే అకృత్యాలను పాలకుల దృష్టికి తీసుకెళ్లడానికి దేశవ్యాప్తంగా 'సేవ్ జర్నలిజం' దినోత్సవాన్ని నిర్వహించారిన అన్నారు. ముఖ్యంగా పాలక శక్తుల ఇష్టాయిష్టాలకు లొంగని స్వతంత్ర జర్నలిస్టులు, మీడియా సంస్థల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసహన వైఖరి చూపించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు మాట్లాడుతూ ఇపుడు పత్రిక సంపాదకులు మరియు జర్నలిస్టుల స్వతంత్రతను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులపై ఉపయోగించే దేశద్రోహం వంటి క్రూరమైన చట్టాలను ప్రయోగించడం ఆపాలన్నారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, సెంట్రల్ మీడియా అక్రిడిటేషన్ కమిటీలోని అన్ని గుర్తింపు పొందిన జర్నలిస్టు యూనియన్‌లకు ప్రాతినిధ్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టులు, మీడియా సంస్థలపై దాడులు పెరిగిపోతున్నాయని, దాడుల నియంత్రణకు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. రైల్వేలో జర్నలిస్టులకు అన్ని రాయితీలను పునరుద్ధరించాలన్నారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్‌ను ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్‌లో గతంలోని ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అన్ని ఇతర సౌకర్యాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ప్రధానకార్యదర్శి చందు జనార్ధన్ మాట్లాడుతూ దేశంలో మీడియా సంస్థలను కార్పొరేట్ సంస్థలు తమ ఆధీనంలోకి తెచ్చు కున్నయని విమర్శించారు. అధికార పార్టీ లకోసం పటిష్ట మైన మీడియా సంస్థలను కొనుగోలు చేసి ప్రశ్నించే గొంతులను నొక్కేస్తూ ప్రభుత్వ వ్యతిరేకతను కనిపించకుండా చేస్తున్నారని ఆరోపించారు. అందుకే అమరజీవి భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా సేవ్ జర్నలిజం పేరిట ఐజేయు దేశవ్యాప్త కార్యక్రమానికి పిలుపునిచ్చారన్నారు. యూనియన్‌లో 50 సం.రాలు సుదీర్ఘ నాయకత్వం ఉన్న అంబటికి ఆంజనేయులు ఐజేయూ స్టీరింగ్ కమిటీలో స్థానం కల్పించడం పట్ల రాష్ట్ర కమిటీ పక్షాన చందు జనార్ధన్ ఐజేయూ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జర్నలిస్టులు విజయవాడ ప్రెస్‌క్లబ్ ఎదుట నిరసన ప్రదర్శనలో నినాదాలు చేశారు.

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావును క్యాంప్ కార్యాలయంలో కలిసి సేవ్ జర్నలిజం సేవ్ డెమొక్రసీ అనే నినాదంతో పాటు జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలని నేతలు ఆయనకు విజ్ఞప్తి చేయగా తాను తప్పకుండా ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయవాడ అర్బన్ యూనిట్ అధ్యక్షులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి, వెంకట్రావు, అర్బన్ కార్యదర్శి కొండా రాజేశ్వరరావు, ఐజేయూ కౌన్సిల్ సభ్యులు ఎస్‌కే బాబు, ఎస్ సాంబశివరావు, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి ఆర్ వసంత్ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమం అనంతరం ఐజేయూ స్టీరింగ్ సభ్యులుగా నూతనంగా ఎంపికైన అంబటి ఆంజనేయులును ఎన్టీఆర్ జిల్లా యూనియన్ నేతలు ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు జి రామారావు, దాసరి నాగరాజు, కోశాధికారి బీవీ శ్రీనివాసరావు, జిల్లా యూనియన్ నేతలు పాల్గొన్నారు.

అంగనవాడి కేంద్రాలలో పోషక పక్వాడ

విశాలాంధ్ర-పెదపారుపూడి : అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వ%శీ% పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం జరుగుతుందని మండల సూపర్వైజర్లు ఎం. శివ నాగమణి, టి. అనితలు పెదపారుపూడి, గురువిందగుంట గ్రామాలలోని అంగనవాడి కేంద్రాలలో చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా గురువారం సూపర్వైజర్లు మాట్లాడుతూ రాగి జావా, సజ్జ లడ్డు, ఆకు పకోడీలు తయారు చేసుకుని ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏఎన్ఎం వాణి, హెచ్ వి కుమారి, మహిళా పోలీస్ నాగలక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, అంగనవాడి కార్యకర్తలు, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-అవనిగడ్డ : చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యంపై ఈ నెల 26 వ తేది ఆదివారం సాయంత్రం 4 గంటలకు గాంధీక్షేత్రంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు గాంధీక్షేత్రం కమిటీ కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు గురువారం విలేకరులకు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ గాంధీక్షేత్రం కమిటీ ఆధ్వర్యంలో రైతు నేస్తం ఫౌండేషన్ సహకారంతో పద్మశ్రీ పురస్కారానికి ఎంపిక అయిన కృషి రత్న డాక్టర్ ఖాదర్ వలిచే చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం అనే అంశంపై ప్రజలకు అవగాహన కలిగిస్తారని అన్నారు. ప్రస్తుత కాలంలో ఆధునిక ఆహారపు అలవాట్ల వలన ప్రజలు అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ఈ సమస్యకు పరిష్కారంగా సేంద్రీయ విధానంతో పండించిన చిరు ధాన్యాల వాడకం వలన ఆధునిక రోగాల నియంత్రణ మరియు నిర్మూలపై కృషి రత్న స్వతంత్ర శాస్త్రవేత్త ఆహార ఆరోగ్య నిపుణులు పద్మశ్రీ పురస్కారానికి ఎంపిక అయిన డాక్టర్ ఖాదర్ వలి అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలతో

ప్రజల మన్నలు పొందాలి

- పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా.డి రంగారావు

విశాలాంధ్ర-గుడివాడ : ప్రతి వ్యాపారానికి పునాది నాణ్యత ప్రమాణం దానిని సక్రమంగా ఉపయోగిస్తే వ్యాపారం అభివృద్ధి చెందుతుందన్ని పిన్నమనేని సిద్దార్థ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా॥ డి.రంగారావు అన్నారు. గురువారం స్థానిక ఏలూరురోడ్డులోని గాంధీ బొమ్మ సెంటరలో నూతనంగా ఏర్పాటు చేసిన స్పెక్ట్రమ్ డాక్టర్స్ డయాగ్నొస్టిక్ సెంటర్‌ను గుడివాడ ఐఎంఏ అధ్యక్షులు డా॥ పాలడుగు వెంకట్రావ్‌తో కలసి సిద్దార్ద మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ రంగారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోగ నిర్దారణ పరీక్షలు నాణ్యత ప్రమాణలతో జరిగినప్పుడు పాథాలజీ విభాగానికి మంచి పేరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహులు డా॥కె.ప్రణీత, డా॥ పి.నిశాళి, ప్రముఖ వైద్యులు ఇ.శ్రీనివాస్. పి.సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం రైతులకు నగదు వెంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో ఆన్లైన్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆన్లైన్ చేసి సత్వరమే రైతులకు డబ్బులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గురువారం తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ తెలుగుదేశం నాయకులు వినతిపత్రం అందజేశారు. మూడు నెలల క్రితం కొనుగోలు చేసి ధాన్యానికి ఏవో కుంటి సాకులతోఈనాటికి డబ్బులు ఇవ్వకపోవడంతో రైతులు పడదానికి పాటు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పామర్రు నియోజకవర్గ సమన్వయకర్త వర్ల కుమార్ రాజా, మొవ్వమండల అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వర రావు, కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు పెదపూడి ఆనంద్ కుమార్, పార్టీ నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు, మండవ వెంకటేశ్వరరావు, వీరంకి తులసీదాస్, తదితరులతోపాటు మండలంలోని పలువురు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలు తనిఖీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు జరిగిన పరీక్షలకు హాజరైన సిట్టింగ్(అవనిగడ్డ, బంటుమిల్లి అధ్యాపకుల బృందం) స్క్వాడ్ దాదాపు 5 గంటలపాటు ఆయా పరీక్ష కేంద్రాల్లో గడిపారు. ఉదయం 8 గంటలకు కూచిపూడి పోలీస్ స్టేషన్.నుంచి పరీక్ష పత్రాలు తీసుకువచ్చినప్పటినుంచి మధ్యాహ్నం.గం.12.45 నిమిషాలకుమొవ్వ సబ్ పోస్ట్ ఆఫీస్ లో పరీక్ష పత్రాలు భద్రపరిచేంతవరకు కళాశాలలోనే ఉన్నారు. ఈరోజు 174 మంది విద్యార్థులకు7గురు గ్వాజర్ అయినట్లు సీఎస్.కే కిరణ్ కుమార్, డివో ఎల్ హిరణ్మయి తెలిపారు.

గూడపాటి కుటుంబానికి వర్ల పరామర్శ

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి మామయ్య గూడపాటి వెంకటేశ్వరరావు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో మృతుని గృహములో ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ పాలనకు అంతిమ కాలం మొదలైంది

విశాలాంధ్ర-పమిడిముక్కల: అన్ని వర్గాల ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్న వైపీపీ పాలనకు అంతిమ ఘడియలు మొదలైయ్యాని పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వర్ల కుమార రాజా అన్నారు. గురువారం కపిలేశ్వరపురం కళ్యాణ మండపంలో మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సి ఎన్నికల లో ప్రజల తీర్పు వైసీపీ కి వణుకు మొదలైందని మొన్న అసెంబ్లీలో వైసిపి ఎమ్మెల్యే లు ఓ దళిత తెదేపా ఎమ్మెల్యే పై స్పీకర్ సాక్షిగా దాడి చేయటం చూస్తుంటే ఓటిమి భయపడి ఇటువంటి చర్యలకు తెగబడుతున్నారని ఆరోపించారు.మాజీ యంపిపి యం.వి.సుబ్బయ్య మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఆందోళన చెందుతున్నారని రైతులకు ఎరువులు సకాలంలో అందించిన పరిస్థితులు లేవని, అకాల వర్షాలతో పంటలు దెబ్బతింటే సకాలంలో తగిన నష్టపరిహారం అందించలేని స్థితిలో ప్రభుత్వం ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాజులపాటి శ్రీనివాసరావు జక్కా శ్రీనివాసరావు కుమ్మరి రామారావు లింగమనేని బాబురావు తాతినేని శివరాంబ్రహ్మం కొల్లిపర వెంకటేశ్వరరావు లంక ఫణీంద్ర చిగురుపాటి జగదీశ్ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భజన బృందాల పోటీలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : విశ్వ హిందు పరిషత్ ఆద్వర్యంలో భజన భక్త బృందాలకు పోటీలు నిర్వహించారు. శోభాకృత నామ సంవత్సరం ఉగాధి సంబరాలలో భాగంగా బుధవారం విశ్వహిందు పరిషత్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనాథ్ బూరగడ్డ ఆదేశానుసారం అవనిగడ్డ ప్రకంద అధ్యక్షులు అన్నపరెడ్డి కృష్ణ, సెక్రటరీ పూతబోయిన సుబ్రహ్మణ్యం(పాములు) నేతృత్వంలో భజన సేవా సంఘం కోడూరు వారి సహాయ సహకారాలతో కోడూరు ఆర్యవైశ్య కళ్యాణమండపంలో భజన బృందాలకు పోటీలు నిర్వహించారు. విశ్వ హిందు పరిషత్ కృష్ణాజిల్లా శాఖ సహ కార్యదర్శి లింగం బసవ శంకరరావు ఆద్వర్యంలో 200 మంది హిందూ భజన బంధువులు పాల్గోనగా,టీ.టి.డి మండల ధర్మాచార్యులు నాగాయలంక, అవనిగడ్డ, మోపిదేవి, కోడూరు మండలాలకు చెందిన ధర్మాచార్యులు రేమాల శ్రీనివాసరావు, అన్నపరెడ్డి కృష్ణ, గరికిపాటి వీరాంజనేయులు, కొప్పాటి ఏడుకొండలు, అన్నం శివరామకృష్ణ లతో పాటు అన్నం యుగంధర్, అన్నం ఉమామహేశ్వరరావు, కోసూరు కిషోర్ కుమార్, లంకె యుగంధర్, జరుగు ఆంజనేయులు, కోట సత్యనారాయణ, తుంగల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉపా చట్టం తక్షణం రద్దు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : 'ఉపా' ఒక క్రూరమైన చట్టం, ఇది ఆధునిక నేర న్యాయశాస్త్రం యొక్క ప్రాథమిక సిద్ధాంతాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని తక్షణం దానిని రద్దు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నాగార్జున విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ అంజయ్య పిలుపు నిచ్చారు. భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా గురువారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ కేంద్ర కమిటీ పీరియాడికల్ 'జస్టిసియ' తొలి సంచిక, ఉపా- చట్టవ్యతిరేక కార్యకలాపాల (నివారణ) చట్టం (ఉపా) ప్రత్యేక సంచికను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్టం ప్రకారం జాతీయ భద్రత ముసుగులో, పౌరుల యొక్క అన్ని ముఖ్యమైన ప్రజాస్వామిక హక్కులను స్వేచ్ఛగా మాట్లాడటం, భావవ్యక్తీకరణ ,సంఘాన్ని ఏర్పాటు చేయడం లాంటి నాగరిక హక్కులను వినియోగించుకోవడాన్ని పూర్తి ఏకపక్షంగా, నిరంకుశంగా అరికట్టే అధికారంను ప్రభుత్వం తనకుతానే దఖలు పరుచుకుందన్నారు.ఈ చట్టం ప్రకారం ప్రభుత్వం ఏ వ్యక్తినైనా యదేచ్ఛగా ఉగ్రవాదిగా పేర్కొనవచ్చు అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఓపిడిఆర్ జాతీయ అధ్యక్షులు చిగురుపాటి భాస్కరరావు మాట్లాడుతూ ఉప ఒక క్రూరమైన చట్టం అనే ఇది ఆధునిక నేర న్యాయ శాస్త్రం యొక్క ప్రాథమిక సిద్ధాంతాలకు పూర్తి విరుద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఒపిడిఆర్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్,రాష్ట్ర అశ్యక్షులు చావలి సుధాకర్,లక్ష్మీదేవి,టి. ఈశ్వర్,అరసవల్లి కృష్ణ,సిద్దార్థ,తదితరులు పాల్గొన్నారు.

జై భీమ్ దీక్షలు :

విశాలాంధ్ర-అవనిగడ్డ : 200 మంది అంబేద్కరు అభిమానులతో మహాత్ముల జయంతి ఉత్సవాల కార్యాచరణ చేపడుతున్నట్లు మాల మహనాడు జిల్లా అధ్యక్షులు దోవా గోవర్ధన అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీన విజయవాడ నగర డి.సి.పి మోకా సత్తిబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి వారి చేతుల మీదుగా అవనిగడ్డ నియోజకవర్గంలో 200 మంది బోధిసత్వ బాబాసాహేబ్ అంబేద్కర్ అభిమానులకు ఈ సంవత్సరం జై భీమ్ దీక్ష ఇవ్వనున్నారన్నారు.

మసీద్‌ల వద్ద పూర్తిస్థాయిలో

శానిటేషన్ చేయించండి

విశాలాంధ్ర-గుడివాడ : ముస్లీం ఎంతో నిష్టతో చేసే రంజాన్ మాసంలో ముస్లీం మసీద్‌ల వద్ద పూర్తిస్థాయిలో శానిటేసన్ ఉండేల చూడలని వైసీపీ మైనార్టీ అధ్యక్షులు షేక్ అలీసాహెబ్, నాయకలు మున్సిపల్ కమిషనర్ మురలీకృష్ణను కోరారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఈ మేరుకు అలీ మాట్లాడుతూ ఈ నెల 24 నుండి రంజాన్ మాసం ప్రారంభము అవుతుందన్నారు. పట్టణంలోని అన్ని మసీదు వద్ద బ్లీచింగ్ చేయించాలని, శానిటేషన్ పూర్తిస్థాయిలో ఉండేల చర్యలు తీసుకోవలని మున్సిపల్ కమిషనర్ మురలీకృష్ణను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్యకు తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కారం

విశాలాంధ్ర-విజయవాడ : పాత్రికేయులు, రచయిత అన్నవరపు బ్రహ్మయ్యకు తెలుగువర్సిటీ కీర్తి పురస్కారం లభించింది. ఆయనకు 2020 సంవత్సరానికి సంబంధించి వార్తా రచనలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ కీర్తి పురస్కారానికి ఎంపిక చేయటం జరిగింది. ఈ మేరకు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య తంగెడ కిషన్ రావు బ్రహ్మయ్యకు స్వయంగా ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. పురస్కారాన్ని మార్చి 29వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు హైదరాబాద్ తెలుగు యూనివర్సిటీ ఆవరణలోని ఆడిటోరియంలో అందజేస్తారని రిజిస్ట్రార్ ఆచార్య బట్టు రమేష్ ఆహ్వానం పంపటం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నకు చెందిన అన్నవరపు బ్రహ్మయ్య 1981లో జర్నలిజంలో ప్రవేశించారు. ఈనాడు ఆంధ్రజ్యోతి ప్రజాశక్తి పత్రికలలో వివిధ హెూదాలలో పనిచేయటమే కాకుండా ప్రస్తుతం తెలుగు తోరణం పత్రికకు వ్యవస్థాపక సంపాదకుడిగా ఉన్నారు. వీరు జీవన వికాసం తొలి వైద్యులు, కలైంజర్ కరుణానిధి , సమర్థ నేత, సర్దార్ సంజన్న ఒంటి పలు గ్రంథాలను రచించారు. తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ జోషి రచించిన "ఎకో టి కాలింగ్ " అన్నయ్య గ్రంథాన్ని సుపరిపాలన పేరుతో తెలుగులోకి అనువాదం చేశారు.

దర్శనమిచ్చిన నెలవంక

- నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రంజాన్ నెలవంక గురువారం దర్శనమిచ్చింది. నెలవంక దర్శనమివ్వడంతో శుక్రవారం నుంచి రంజాన్ ఉపవాసదీక్షలు ప్రారంభం కానున్నాయని ముస్లీం మత పెద్దలు నిర్ణయించారు. రాత్రి నుంచి మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించనున్నారు.

NAME CHANGE

I Kolukula Syamala W/o. Kolukula Mohan Rao Age 54 Years, Address: D.No.8/64-54-2, Pedana, Krishna Dt, 521366 has changed my Name from **Kosanam K N Syamala Kumari** to Kolukula Syamala vide Affidavit Number AF 478919 dated 17.03.2023 sworn before Notary on 18.03.2023 at Machilipatnam.

కర్లలింగయ్య కళాభవన్ (సీపీఐ) కార్యాలయం ప్రారంభోత్సవ దృశ్యాలు

కార్మిక హక్కులకై పోరాడిన బందెల రామకోటయ్య ధన్యజీవి!

శ్రద్ధాంజలి కార్యక్రమంలో జి.కోటేశ్వరరావు నివాళి!!

విశాలాంధ్ర-విజయవాడ : ఆంధ్ర సిమెంట్ కంపెనీ కార్మిక హక్కులకై ఏఐటీయూసీ నాయకత్వంలో నిరంతరం పోరాడిన బందెల రామకోటయ్య ధన్యజీవి అని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు నివాళులర్పించారు. బందెల రామకోటయ్య సంస్మరణ సందర్భంగా విజయవాడ 32వ డివిజన్ శాంతినగర్ వద్ద జరిగిన కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి తర్వాత బందెల చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన కోటేశ్వరావు మాట్లాడుతూ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలపై ఎర్రజెండా నాయకత్వంలో పోరాడుతూ, స్థానికంగా సీపీఐ నిర్మాణంలో కూడా చురుకైన పాత్ర వహించుతూ, దశాబ్దాలుగా ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. కంటేపూడి సుధాకర్, కాకర్లపూడి సుబ్బరాజు సహచరునిగా ఆ ప్రాంత యువజన, పార్టీ కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించిన బందెల ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి వర్గసభ్యులు బుట్టి రాయప్ప, నగర పార్టీ కార్యవర్గ సభ్యులు డి.సీతారావమ్మ, డివిజన్ పార్టీ కార్యదర్శి డి.బాల కోటేశ్వరరావు, ప్రత్తిపాటి రాజు, డి.హనుమంతు సి.హెచ్.శ్రీధర్, కంతేటి రమేష్, అనసూయమ్మ, పద్మ, రాజి,ఆటో స్టాండ్ దుర్గారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వీఎస్ఎస్‌ల లక్ష్యాలను నెరవేర్చటంలో అటవీశాఖ అలక్ష్యం

సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ : అటవీ సంపద అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, నిరుపేదలకు జీవనోపాధి కల్పించాలనే లక్ష్యాలతో ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వనసంరక్షణ సమితులను సక్రమంగా నిర్వహించటంలో అటవీశాఖ అలక్ష్యం చేస్తూ ఆ లక్ష్యాలను నీరుగారుస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. విజయవాడ హనుమాన్‌పేటలోని దాసరి భవన్‌లో కె.లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన విజయవాడ రూరల్ మండలం కె.తాడేపల్లి సీపీఐ వనసంరక్షణ సమితిల కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా కోటేశ్వరరావు హాజరైన ప్రసంగించారు. మూడు దశాబ్దాలకు పైగా గడుస్తున్నా రికార్డుల వరకే పరిమితమై నామమాత్రంగానే వీఎస్ఎస్‌లు ఉన్నాయిగాని ఈ పథకాలను చిత్తశుద్ధితో అమలు పరచి నిర్దేశించి లక్ష్యాలను నెరవేర్చడానికి అటవీశాఖ ఏ మాత్రం పూనుకోకపోవటం చాలా అన్యాయం అన్నారు. అందువల్ల అడవులు క్షీణించి పచ్చదనం కోల్పోయి పర్యా వరణం తీవ్రంగా దెబ్బతింటున్నదని చెప్పారు. ఈ సమితులను నమ్ముకొని జీవనోపాధి కోసం ఆశతో ఎదురుచూస్తున్న నిరుపేదలకు నిరాశ మిగిలిందన్నారు. ఇప్పటికైనా అటవీశాఖ కదలి వీఎస్ఎస్‌లను పేదల భాగస్వామ్యంతో సక్రమంగా నిర్వహించి వాటి లక్ష్యాల సాధనకు తక్షణం పూనుకోవాలని ఆయన అటవీఖాశ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సీపీఐ విజయవాడ రూరల్ మండల కార్యదర్శి ఉప్పె నరశింహారావు, కె.తాడేపల్లి గ్రామ శాఖ కార్యదర్శి ఇస్లావతు బుద్ధియ(సాంబయ్య) గిరిజన సమాఖ్య నాయకులు భుక్యా దేశ్యా, ఇస్లావతు గోపి, తుపాలకుల రాయప్ప, టి.సురేష్, భుక్యా నాగులు, అజ్మీర సాంబయ్య, తదతరులు గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు, అటవీశాఖకు చెందిన క్రిందస్థాయి సిబ్బంది పెడుతున్న బాధలను వివరించారు.

భగత్‌సింగ్ జీవితం యువతకు ఆదర్శం కావాలి

విశాలాంధ్ర-విజయవాడ : దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన యోధుడు సర్దార్ భగత్ సింగ్ జీవితం యువతకు ఆదర్శం కావాలని అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శివారెడ్డి అన్నారు. భగత్ సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా అఖీల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్, అఖిల భారత విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో అమర వీరుల స్ఫూర్తి వారోత్సవాలు ఈ సందర్భంగా గురువారం వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు బ్రిటీషు పరాయి పాలకుల బానిస సంకెళ్ళ నుండి బానిస చెర నుండి భారత దేశ విముక్తి కోసం సాగిన స్వాతంత్ర్య సంగ్రామంలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ దేవ్ ల స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ,రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని అన్నారు. నూతన విద్యా విధానం పేరుతో దేశ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం జరుగుతున్న ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల భర్తీకొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐయస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం సాయి కుమార్ పాల్గొన్నారు.

భావితరాలకు స్ఫూర్తి భగత్ సింగ్ : సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు.

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాబోయే భావితరాలు భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువా రం విజయవాడ 50వ డివిజన్‌లోని గొల్లపాలెంగట్టురోడ్డు సాయి బాబా గుడి వద్ద భగత్‌సింగ్ 92వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశంకోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడి ఉరి కంబాన్ని ముద్దాడిన విప్లవ యువ కిశోరాలు భగత్‌సింగ్, రాజ్‌గురు , సుఖ్‌దేవ్‌లని అన్నారు. బ్రిటిష్ నల్ల చట్టాలను వ్యతిరేకిస్తూ 1929 ఏప్రిల్ 8న ఢిల్లీ సెంట్రల్ పార్లమెంట్ హాల్‌లో బాంబులు విసిరి కరపత్రాలు పంచి నిరసన వ్యక్తం చేసిన విప్లవ వీరులని గుర్తు చేశారు. అలాంటి వారిని బ్రిటీష్ ప్రభుత్వం అరెస్టు చేసి అంతర్జాతీయ జైలు నిబంధనలకు విరుద్ధంగా 1931 మార్చి 23న ఉరి తీసిందన్నారు. దేశంకోసం చిరునవ్వుతో ప్రాణాలను త్యాగం చేసిన గొప్ప విప్లవవీరులన్నారు. ఉరికంబమెక్కి ప్రాణత్యాగం చేసిన భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగించాలని కోరారు. భగత్‌సింగ్ వర్ధంతిని పుర స్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు 49,50,54,55 ఇంఛార్జి తాడి పైడియ్య, ఎఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి ఎం.సాయి కుమార్, ఎఐవై ఎఫ్ నగర ఉపాధ్యక్షులు లంకె సాయి, 49వ డివిజన్ కార్యదర్శి బోరా రామకృష్ణ, 54వ డివిజన్ కార్యదర్శి మురిగేషన్ రాము 55వ డివిజన్ కార్యదర్శి పగిడికత్తుల రాము, 50వ డివిజన్ సహాయ కార్యదర్శి పిట్టా అప్పారావు, మోకా దుర్గారావు, గుజ్జారి అప్పారావు, సయ్యద్ అకీమ్, చేపూరి నాగేశ్వరరావు, కోరంకి చిన్నారావు, కర్రి రాజేష్, బోరా రాము, పేటేటి రాజేష్, శీరం రవి, బోళ్ళ వాసు, పెద్దాడ బాబ్జి, పీ.రాజేంద్ర ప్రసాద్, జిర్రా పెద్దలాజర్, తాడి వెంకట సాయి, తిరుమలశెట్టి త్రినాథ్, అజయ్, డీ. మహేష్, వినుకొండ వినోద్, వినుకొండ దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

కేదారేశ్వరపేటలో:

కేదారేశ్వరపేట 34వ డివిజన్‌లో జరిగిన భగత్‌సింగ్‌వర్ధంతి సభలో మాజీ కార్పొరేటర్ బుట్టి రాయప్ప, సీపీఐ 34వ డివిజన్ ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి కాళ్ల విజయ్, కాళ్ల చిన్నప్ప, సీమెచ్.మారయ్య, కాళ్ల ప్రకాశరావు, దొడ్డా కుమార్, కాటుమాల జోసెఫ్, బండి యోహాను, కాళ్ల కోమల్, కాల్ల రాజు, సీమెచ్.ప్రణయ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధంకండి

సీపీఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్ పిలుపు

విశాలాంధ్ర-ఎ కొండూరు : చీమలపాడులోని కొత్తూరు సెంటర్లో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నాయకులు మహమ్మద్ యాసిన్ ప్రసాద్ శివకృష్ణ ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ రాజ్‌గురు సుఖదేవ్‌ల 92వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ మండల కార్యదర్శి మేకల డేవిడ్ పాల్గొని మాట్లాడుతూ దేశ స్వాతంత్రం సముపార్జన కోసం తమప్రాణాలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వాడికి ఎదురొడ్డి నిలబడి పోరాడి ఉరిశిక్షలు విధించినా భయపడకుండా ఉరికొయ్యలు ఎక్కిప్రాణాలు దేశం కోసం అంకితం ఇచ్చి మరణించిన యువకిషోరాలు సర్దార్ భగతసింగ్, రాజ గురు సుఖదేవ్‌లను నేటికీ 92 సంవత్సరాలు గడిచినా మనం స్మరించుకొంటున్నామంటే వారు చేసిన త్యాగాలు అంతగొప్పవని ఆయన అన్నారు. బ్రిటీష్ వలస వాదులపై పోరాడి అనేకమైన కుట్రకేసులు ఎదుర్కొని వారిని దేశంనుండి తరిమికొట్టి సాధించు కున్న స్వాతంత్రం నేడు నల్లదొరలు తమ చేతిలో కీలుబొమ్మను చేసి కులంపేరిట మతంపేరిట పాలకులు విడదీస్తూ పాలన సాగిస్తున్నారని, దళిత, ముస్లీమ్. గిరిజన వెనుక బడిన తరగతుల వారిని.కులం మతం పేర్లతో విభగించి చంపుతున్నారని అయన తెలిపారు. నేడు మతోన్మాదులచేతిలో బంధీ అయినదని మనువాదుల నుండి దేశాన్ని కాపాడుకోవాలంటే మరోస్వాతంత్ర పోరాటం చేయాలని యువతకు డేవిడ్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముందుగా భగత్‌సింగ్ చిత్రపటానికి కమ్యూనిస్టుపార్టీ సీనియర్ నాయకులు పంబి మోహనరావు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో భూక్యా తిరపా, మరీదు కృష్ణ, విజయ్, షేక్ కరీముల్లా, ఎం రామారావు, మల్లారి సత్యనారాయణ, బి తిరపతిరావు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, మరణశిక్షకు గురైన నేతలు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు విస్సన్నపేటలో గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో యువత అంబేద్కర్ సెంటర్‌లో కాగడాల ప్రదర్శన చేయగా, సంఘం అధ్యక్షుడు వి.నాగరాజు వివరించారు. కొండపర్వ ఎంపీయూపీ పాఠశాలలో అమర వీరుల చిత్రపటాలకు నివాళులర్పించగా, హెచ్ఎం ఇ.జయరామ్ విద్యార్థులకు అమరవీరుల త్యాగాలను వివరించి, కొనియాడారు.

అమరవీరుడు భగత్ సింగ్ వర్ధంతి

విశాలాంధ్ర-తిరువూరు: బ్రిటీష్ పాలకులకు ఎదురొడ్డి పోరాడిన అమరవీరులు సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి కార్యక్రమాన్ని తిరువూరు మండలంలో గురువారం నిర్వహించారు. స్థానిక సుంకర వీరభద్ర రావు భవన్ లో అఖిల భారత యువజన సమాఖ్య తిరువూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎస్ కే సుభాని పూలమాలు వేసి నివాళులర్పించారు. ముగ్గురు అమరవీరుల చిత్రపటానికి తిరువూరు శాఖా గ్రంథాలయం, ఎర్రమాడు ఎంపీపీ స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిపారు. తెల్లదొరల దోపిడిని, అరాచకాలను ఎదిరించి, స్వతంత్ర భారతావని కోసం ఉరికొయ్యను ముద్దాడిన అమరవీరులు సర్ధార్ భగత్‌సింగ్ అని సుభాని తెలిపారు. స్వాతంత్ర సమరంలో ముగ్గురు అమరవీరులు విరోచిత గాధలు వ్యక్తులు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి పద్మావతి ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు హరికృష్ణ, ఏఐవైఎఫ్ నాయకులు ఉదయ్, నాగుల్ మీరా, మురళీ, బచ్చా, కే రాహుల్, వినయ్ పాల్గొన్నారు.

భగత్‌సింగ్ జాతీయ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్‌తీసుకు రావాలి

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : దేశంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన చేసి,ఉద్యోగ భద్రత కల్పించేలా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ తీసుకు రావాలనీ అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు లంకా గోవింద రాజులు, పెయ్యల పృధ్వీ రాజు డిమాండ్ చేశారు. భారత దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన అమర వీరులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 92వ వర్ధంతి సందర్భంగా ఎన్ టీ ఆర్ జిల్లా రాయన పాడు గ్రామం భగత్ సింగ్ స్టడీ సర్కిల్ వద్ద ఏఐవైఎఫ్ అధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 8.5 కోట్ల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ భద్రత కల్పించేలా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్ మెంట్ గ్యారెంటీ యాక్ట్ తీసుకు రావాలనీ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను కేవలం ఓటు బ్యాంకు గానే భావిస్తున్నారు తప్ప నిరుద్యోగుల భవిష్యత్ పై నిర్దిష్ట ప్రణాళిక ఏర్పాటు చేయాలనీ కోరారు. యువత భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ దేవ్ ల పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఏవైఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షులు పెయ్యాల వెంకటేశ్వరరావు, భగత్‌సింగ్ చిత్రపటానికి పూల మాలేసి నివాళులర్పించారు. బి. సత్యనారాయణ, మనోజ్, కార్తీక్ నివాళులర్పించారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

కర్లలింగయ్య కళాభవన్ ప్రారంభోత్సవంలో

సీపీఐ నాయకులతో శ్రీరామ్ తాతయ్య

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక తూర్పు బజారులో కర్లలింగయ్య కళాభవన్ (సీపీఐ) పెనుగంచిప్రోలు మండల కార్యాలయం ప్రారంభోత్సవంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణతో కలిసి టీడీపీ జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు, జిల్లా డిప్యూటీ కార్యదర్శి దోనేపూడి శంకర్, సీనియర్ నాయకులు వలంకొండ బ్రాహ్మం, జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు, జిల్లేపల్లి సుధీర్‌బాబు, కర్ల వెంకటనారాయణ, కొత్తపల్లి సతీష్, ముండ్లపాటి రాము, పున్నం నరసింహారావు, చుండూరి సుబ్బారావు, సీపీఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్ల లింగయ్య కళాభవన్‌కు వల్లంకొండ రూ.లక్ష విరాళం

కర్లలింగయ్య కళాభవన్‌కు వీరులపాడు మండలంలోని జుజూరు గ్రామానికి చెందిన సీపీఐ నాయకులు హరికథ కళాకారుడు కీ.శే. కామ్రేడ్ తుమ్మెపల్లి సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీనివాసరావు కుటుంబసభ్యులు రూ.లక్ష భూరి విరాళం ప్రకటించారు. విరాళం ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ విజ్ఞప్తి మేరకు ఈ భూరి విరాళం ప్రకరించి నట్లు ఈ బహిరంగ వేదికపై సభాధ్యక్షులు వల్లంకొండ బ్రాహ్మం ఈ విషయం ప్రకటించారు. తుమ్మెపల్లి సూర్యనారాయణ కుటుంబానికి భారతకమ్యూనిస్ట్‌పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

వాటర్ కూలర్ బహూకరణ

కర్లలింగయ్య కళాభవన్ (సీపీఐ) పెనుగంచిప్రోలు మండల కార్యాలయానికి వాటర్ కూలర్ బహూకరించారు. పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన కీ.శే. కామ్రేడ్ తుమ్మల వెంకరేశ్వర్లు జ్ఞాపకార్థం వారి కుమారులు తుమ్మల బ్రాహ్మం ఆది నారాయణలు కర్ల లింగయ్య కళాభవన్ కమిటీ సభ్యులు సీపీఐ సీనియర్ నాయకులు వల్లంకొండ బ్రాహ్మం. మాజీ ఎంపీపీ పొన్నం నరసింహారావుకు అంద జేశారు.

రైస్ మిల్లులకు అనుమతుల జారీలో జాప్యంతోనే ధాన్యం డబ్బులు ఆలస్యం

ధాన్యం డబ్బులు చెల్లించకపోతే రైతులకు తరుపున సీపీఐ పోరాడుతుంది

సీపీఐ మైలవరం నియోజకవర్గం కార్యదర్శి బుడ్డి రమేష్

విశాలాంధ్ర- ఇబ్రహీంపట్నం : జిల్లా యంత్రాంగం రైతులు సహకరిస్తే సకాలంలో రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని కొండపల్లి శాంతినగర్ కనకదుర్గ రైస్ మిల్ యజమాని సురేష్ తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రభుత్వం ఆర్బికే ల ద్వారా సేకరించిన ధాన్యాన్ని కనకదుర్గ రైస్ మిల్ కు తరలించారు. కొద్ది రోజులుగా ధాన్యం డబ్బులు సకాలంలో చెల్లించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తడంతో బుధవారం విశాలాంధ్ర రిపోర్టర్ రైస్ మిల్లు యజమానిని సంప్రదించి వివరణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లు అనుమతుల జారీలో జాప్యం కారణంగా రైతులకు సకాలంలో నగదు చెల్లించలేకపోయామని అన్నారు. మార్చి ఒకటో తేదీ నుంచి అనుమతులు వచ్చిన తర్వాత ఇప్పటికే 265 మంది రైతులకు నగదు చెల్లించినట్లు తెలిపారు. ఇప్పుడు మార్కెట్ లో ఉన్న ధరకు ధాన్యాన్ని మిల్లు ఆడించి విక్రయిస్తే నష్టాలే వస్తాయని అయినా సమస్యలు అన్నింటిని అధిగమించి మిగతా రైతులందరికీ కూడా ధాన్యాన్ని సేకరించిన క్రమ పద్ధతిలో 45 రోజుల వ్యవధిలో చెల్లించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు చెప్పారు. ఇదే విషయాన్ని జిల్లా అధికారుల దృష్టిలో కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు.

రైతులకు అండగా సీపీఐ:

వరి ధాన్యం రైతులకు సకాలంలో బకాయిలు చెల్లించకపోతే రైతులకు అండగా ఉండి వారి తరుపున సీపీఐ పోరాటం చేస్తుందని సీపీఐ మైలవరం నియోజకవర్గం కార్యదర్శి బుడ్డి రమేష్ తెలిపారు. ధాన్యం డబ్బులు పై మిల్లు యజమానితో మాట్లాడి ఆరుగాలం పండించిన పంటను సకాలంలో నగదు చెల్లించకపోతే వడ్డీల రూపంలో రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు.

రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

ఏసీపీ డాక్టర్ హనుమంతరావు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని విజయవాడ పశ్చిమ ఏసీపీ డాక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం విజయవాడ వన్‌టౌన్‌లోని రాయల్ పంక్షన్ హాల్‌లో ముస్లీం,హిందూ మత పెద్దలతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రువారం నుంచి ప్రారంభంకానున్న రంజాన్‌ను శాంతియువతంగా జరుపుకోవాలని చెప్పారు. కులమతాలకతీతంగా పండలు నిర్వహించాలని సూచించారు. ఉపవాస దీక్షలకు పోలీసుశాఖ పక్షాన పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ఎమైనా ఇబ్బందులు ఉంటే పోలీస్‌శాఖ దృష్టికి తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో టూటౌన్ సీఐ సుబ్రమణ్యం, స్థానిక ముస్లీం, హిందూ మత పెద్దలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇపి 19/16 ఇన్ ఓఎస్ 206/10

బిట్వీన్

బిల్లా శ్యాం సైమన్ & శ్యాం సైమన్ మోహనరావు - పిటీషనరు/డి.హెచ్.ఆర్.

మరియు

శాసము వెంకటేశ్వర్లు (లేటు) మరియు ఇతరులు - రెస్పాండెంట్సు/ జె.డి.ఆర్.

అడ్రస్ : అంగజాల అనురాధ, భర్త శ్రీనివాసరావు, సా॥ మల్యాపురం, హెచ్/ఓ పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు అమలును జెడిఆర్‌పై దాఖలు చేయగా సదరు అమలులో 2వ రెస్పాడెంటునకు కోర్టువారు నోటీసు ఆర్డరు వేసినారు. సదరు రెస్పాండెంటునకు నోటీసు నిమిత్తము **ది. 28-3-2023వ** తేదీనకు వాయిదా వేసినారు. సదరు వాయిదా రోజు **ఉదయం 10.30** గం॥లకు స్వయంగాగాని, ప్లీడరు గారి ద్వారాగాని కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలసియున్నది. లేనిచో పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదా తేది : 28-3-2023

అచంట శ్రీనివాసరావు

పిటిషనరు తరపు న్యాయవాది, గురజాల.

సెల్ : 9849031191

జాతీయ స్థాయి సాంస్కృతిక యువజన ఉత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఈనెల 31వ తేదీన నుండి రెండు రోజుల పాటు జాతీయ స్థాయి సాంస్కృతిక యువజన ఉత్సవాలను నిర్వహించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. కెఎల్ యూనివర్సిటీ డిపార్టమెంట్ ఆఫ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలకు సంబందించిన ప్రచార పోస్టర్లను గురువారం కలెక్టర్ ఆయన కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో జాతీయ సమైఖ్యతను పెంపొందించే విధంగా యువజనోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలు యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలిక తీసేందుకు దోహదపడతాయన్నారు. 2019 నుండి ప్రతి సంవత్సరం యువజనోతన్సవాలను నిర్వహించటం జరుగుతుందని, దేశ నలుమూలల నుండి విభిన్న రంగాలలో ప్రావీణ్యం కలిగిన విద్యార్థిని, విద్యార్థులు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారన్నారు. ఈ యువజనోత్సవాలలో మాక్ పార్లమెంట్, క్విజ్, వివిధ విభాగాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, గేమింగ్ పోటీలను నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెఎల్ యూనివర్సిటీ డిపార్టమెంట్ ఆఫ్ ఆర్ట్స్ విద్యార్థులు డమరక నాథ్ వెంకట్, సురేష్, గణేష్, హర్ష, బాలాజీ పాల్గొన్నారు.

అగ్నివీర్ ఉద్యోగాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకారం

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : వాయు సేన(ఎయిర్ ఫోర్స్)లో అగ్ని వీర్ ఉద్యోగాలకు అన్‌లైన్ ద్వారా ధరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ ప్రారంభమైనందున ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన సంక్షేమాధికారి యు.శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. భారత సైనిక దళాల్లో అగ్ని వీర్ వాయు సేన నియామకానికి ఈ నెల 31 తేది వరకు ధరఖాస్తులను అన్‌లైన్ ద్వారా స్వీకరించడం జరుగుతుందన్నారు. గత రిక్రూట్‌మెంట్‌లకు భిన్నంగా అగ్నివీర్ ఎంపిక కోసం ముందుగా అన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, నిర్ణీత తేదిల్లో నిర్వహించిన ఆన్‌లైన్ టెస్టు తరువాత దానిలో ఉత్తీర్ణులైన వారికి శారీరక ధారుఢ్య పరీక్ష వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు డిసెంబర్ 26, 2002 నుండి జూన్ 26, 2006 మధ్య జన్మించి ఉండాలన్నారు. ఇంటర్ ఎంపీసీలో 50 శాతం, అగ్రిగేట్, ఇంగ్లీషులో 50 శాతం మార్కులు కలిగి ఉండాలని (లేదా) మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, కంప్యూటర్ సైన్స్, ఇంస్ట్రుమెంటేషన్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, స్పెషలైజషన్‌తో పాటు మూడు సంవత్సరాల డిప్లోమా కోర్స్ చేసి ఉండాలని (లేదా) ఇంటర్ పాసై 50 శాతం అగ్రిగేట్, ఇంగ్లీషులో 50 మార్కులు కలిగి ఉండాలని(లేదా) ఫిజిక్స్, మ్యాథమాటిక్స్‌తో రెండేళ్ళు వొకేషనల్ కోర్సు పూర్తి చేసిన ఉండాలని తెలిపారు. పురుషులు 152.5 సెం.మీ ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు, గాలి పీల్చినపుడు ఛాతీ 5 సెం.మీలు వ్యాకోచించాలని, స్త్రీలు 152 సె.మీ ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు, గాలి పీల్చినపుడు ఛాతీ 5 సెం.మీలు వ్యాకోచం చెందాలని తెలిపారు. దరఖాస్తులను ఈనెల 31వ తేదిలోగా వెబ్ సైట్ ద్వారా స్వీకరిస్తారని, అభ్యర్థులకు మే 20వ తేది నుంచి అన్‌లైన్‌లో అర్హత పరీక్ష ఉంటుందని చెప్పారు. అన్‌లైన్ పరీక్షకు 3 రోజుల ముందు అర్హత పరీక్ష అడ్మిట్ కార్డులు అభ్యర్థుల ఈ-మెయిల్‌కు పంపుతారని, అర్హత పరీక్ష, మెరిట్ లిస్టు పరీక్ష ముగిసిన నెల లోపు వెబ్‌సైట్‌లో ఫలితాలు ప్రకటించడం జరుగుతుంద తెలిపారు. విద్యార్హత ధృవ పత్రాల పరిశీలన పూర్తి అయిన అనంతరం శరీరక దారుఢ్య పరీక్షల్లో భాగంగా 1.6 కి.మీ పరుగు, పుషప్స్, పూర్తి చేయాలని వివరించారు.

అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయా పోస్టుల భర్తీ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఎన్‌టిఆర్ జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టులు, మిని అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుల భర్తీకి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా శిశు సంక్షేమ అధికారి జీ.ఉమాదేవి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. విజయవాడ -1, విజయవాడ-2, మైలవరం, కంకిపాడు పరిధిలోని విజయవాడ రూరల్ మండలం, చిల్లకల్లు, నందిగామ, తిరువూరు ప్రాజెక్టుల పరిదిలో 5 అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు, 41 ఆయా పోస్టులు, ఒక మిని అంగన్‌వాడీ కార్యకర్త పోస్టులను రోస్టర్‌ను అనుసరించి భర్తీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్త ఆయా మిని అంగన్‌వాడీ పోస్టులకు 21 సంవత్సరాలు నుండి 35 సంవత్సరాలలోపు వయస్సు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణులై వివాహితరాలై ఉండాలన్నారు. అర్హత గల అభ్యర్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టులకు, మిని అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుల కొరకు మార్చి 31 తేదిల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కొరకు సమీపంలోని ఐసీడీఎస్ ప్రాజెక్టులలో చెందిన సీడీపీవో కార్యాయలంలో లేదా విజయవాడ సమీపంలోని కానూరులోని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

విద్యార్థులతో మమేకమై....

విశాలాంధ్ర-వీరులపాడు: విద్యార్థులను తల ఎత్తుకొని బతికేటట్టు చేసే ఒకే ఒక్క ఆయుధం ఆ విద్య మాత్రమేనని వీరులపాడు మండల జడ్పిటిసి అమరలపూడి కీర్తి సౌజన్య అన్నారు. వీరులపాడు మండలంలోని అల్లూరు, తాటిగుమ్మి గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలను మండల జడ్పిటిసి గురువారం సందర్శించారు. రానున్న రోజుల్లో పదవ తరగతి పరీక్షలు ఉన్న నేపథ్యంలో విద్యార్థులు ఎలా చదువుతున్నారనే విషయంపై పలువురు విద్యార్థులను పలు ప్రశ్నలకు సమాధానాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ విద్యార్థుల చదువు కోసం వారి తల్లిదండ్రులు అనేక అగచాట్లు పడి చదివిస్తున్నారని, వారి కష్టానికి ఫలితంగా మంచి మార్కులు సాధించాలని విద్యార్థులను ఉద్దేశించి ఆమె అన్నారు.

పెప్సీతో రైజ్ అప్, బేబీ!

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కన్నడ సూపర్ స్టార్ యష్ పెప్సి బ్రాండును ప్రమోట్ చేసే పని ఉన్నారు. పెప్సి125వ వార్షికోత్సవాన్ని తమ పూర్తి సరికొత్త ప్రచారం 'రైజ్ అప్ బేబీ!" తో వేడుక చేస్తూనే ఈ వేసవిలో మరో ప్రచారాన్ని రాకింక్ యష్ తో రూపొందించింది.. పెప్స్ స్ఫూర్తికి నివాళిగా, సామాజిక ధృవీకరణ కోరుకోకుండా తమకు నచ్చినట్లుగా ఉండే భారతదేశంలోని యువతకు సాధికారిత కల్పించడం లక్ష్యంగా ఈ ప్రచారం ప్రారంభించింది. ఈ నూతన ప్రచారం గురించి పెప్సీ కో ఇండియా, పెప్సీ కోలా, కేటగిరీ లీడ్, సౌమ్య రాథోర్ మాట్లాడుతూ "యష్ తో మేము చేతులు కలిపిన దగ్గర నుంచి మేము అందుకుంటున్న స్పందన అపూర్వం ఉందన్నారు.

సీ55ని ఆవిష్కరించిన రియల్‌మి

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన టెక్నాలజీ బ్రాండ్ రియల్‌మి 64 ఎంపీ కెమెరా, 33వాట్స్ ఛార్జింగ్‌తో ఎంట్రీ-లెవల్ ఛాంపియన్‌కి కొత్త బెంచ్‌మార్క్ రియల్‌మి సీ55ను ఆవిష్కరించింది. సీ-సిరీస్‌లో ఇది తాజా ఉత్పాదన. అత్యాధునిక ఫీచర్లు, సొగసైన డిజైన్, శక్తివంతమైన పనితీరుతో నిండిన రియల్‌మి సీ55, స్టైల్, కార్యాచరణను సజావుగా మిళితం చేసే స్మార్ట్‌ఫోన్‌ను కోరుకునే వినియోగదారులను ఆకర్షించేలా రూపొందించారు. ఆవిష్కరణ సందర్భంగా రియల్‌మి ఇంటర్నేషనల్ బిజినెస్ గ్రూప్ ప్రెసిడెంట్ మాధవ్ షేత్ మాట్లాడుతూ ఒక బ్రాండ్‌గా తన వినియోగదారులకు వారి జీవనశైలికి సరిపోయే సరికొత్త సాంకేతికతను అందించడానికి రియల్‌మి కట్టుబడి ఉందన్నారు. సరికొత్త వ్యూహాత్మక అప్‌గ్రేడ్‌లతో, కొత్త శ్రేణి సీ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు లీప్-ఫార్వర్డ్ టెక్నాలజీతో సెగ్మెంట్‌ని ముందుకు నడిపిస్తాయని చెప్పారు. కెమెరా, స్టోరేజ్, ఛార్జింగ్, డిజైన్ అనే నాలుగు కీలక రంగాలలో సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకొస్తాయని తెలిపారు. ఇందులో 64ఎంపీ కెమెరాతోపాటు 8ఎంపీ సెల్ఫీ కెమెరాను కలిగిఉంటుంది. ధర రూ.9,999 నుండి ప్రారంభం.

యువత ఉద్యోగ అవకాశాలతో పాటు స్వయం ఉపాధి దిశగా ఆలోచన చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్: యువత ఉద్యోగ అవకాశాలతో పాటు స్వయం ఉపాధి స్వయం సమృద్ధి దిశగా ఆలోచన చేయాలని ప్రలార్ష్ బయో ప్రొడక్ట్స్ లిమిటెడ్ డైరెక్టర్ బి వి ఎస్ టి. సాయి తెలిపారు. పిబిసిద్ధార్థ కళాశాల బిజినెస్ అడ్మినిస్ట్రేటివ్ విభాగం ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ విభాగం, స్వలంబ భారత్ అభియాన్ సంయుక్తంగా ఉపాధి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సాయి మాట్లాడుతూ వ్యాపారమైన విలువలు పాటిస్తూ నీతి నిజాయితీతో నిబద్ధతతో వినియోగదారులకు సేవలందించినట్లయితే ఆ సంస్థ మనుగడ దీర్ఘకాలం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీఎస్ రెహమాన్ సమన్వయపరచగా, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబురావు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

వస్త్ర వ్యాపారి ఇంట్లో చోరీ..

- రూ.7.5లక్షలు నగదు, 30 సవర్ల బంగారం అపహరణ

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: వస్త్ర వ్యాపారి ఇంట్లో చోరీ జరిగింది. ఇంట్లో ఉన్న రూ.7.5లక్షల నగదుతో పాటు 30 సవర్ల బంగారం అభరణాలు చోరీకి గురైయ్యాయి. ఈఘటన గురువారం విజయవాడ భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. భవానీపురం రాము క్వారీ ప్రాంతానికి చెందిన అనుమాలశెట్టి వెంకట సూర్యనారాయణ పంజా సెంటర్‌లోని కృష్ణవేణి క్లాత్ మార్కెట్‌లో వస్త్ర దుకాణం నడుపుతున్నారు. వ్యక్తి గత పనులు నిమిత్తం కుటుంబంతో కలిసి ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. తిరిగి వచ్చే సరికి వేసిన తాళం పగలకొట్టి ఉంది. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరులో ఉండాల్సిన రూ.7.5లక్షలు నగదు, 30 సవర్ల బంగారం అభరణాలను గుర్తుతెలియని దొండగులు దోచుకున్నారు. బాధితుడు పోలీసులకు సమాచార అందించాడు. మేరకు పోలీసులు, క్లూస్ టీం ఘటన స్థలానికి చేరుకుని నేరం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భూగర్భజలాల పెంపుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: భూగర్భ జలమట్టం పెంపు, సమగ్ర నీటియాజమాన్య విధానాలపై మండలంలోని పుట్రేలలో గురువారం అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో ప్రపంచ జలదినోత్సవంలో భాగంగా జరిగిన ఈ సదస్సులో భూగర్భజల వనరులశాఖ ఎన్టీఆర్ జిల్లా అధికారి బి.నాగరాజు మాట్లాడుతూ, జలగనన, వనరుల పెంపు, దీనికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి ఒక్కరూ ఈ దిశగా కృషి చేయటం ద్వారా తాగు, సాగునీటి ఎద్దడి సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధితశాఖ అధికారులు డి.విజయసారధి, వి.విశ్వేశ్వరరావు, ఉద్యానశాఖ అధికారి జి.అశోక్, వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మి తదితరులు మాట్లాడారు.

స్వచ్ఛత యాత్రను ప్రారంభించిన విజయవాడ, ఒంగోలు మేయర్లు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : స్వచ్ఛోత్సవ్ 2023 స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఒంగోలు నగర మేయర్ జీ.సుజాతలు స్వాచ్ఛత యాత్రను స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద గురువారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమెన్ ఐకాన్స్ లీడింగ్ స్వచ్ఛతా అవార్డు, స్వచ్ఛత యాత్ర, ఇన్‌ఫ్లుయెన్సర్స్ నెట్‌వర్క్ స్వచ్ఛ్ మషాల్ మార్చ్ స్వచ్ఛతా ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్బన్, డే-కెపాసిటీ బిల్డింగ్, క్రాస్ లెర్నింగ్ కోసం స్వచ్ఛత యాత్ర కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యర్థాల నిర్వహణ, వ్యర్థాల నుండి సంపద పెంచడానికి ఉత్తమ పద్ధతులను పంచుకొనేందుకు మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్చి 10 నుండి 30వ తేదీ వరకు నగరాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ స్వచ్ఛత యాత్ర కార్యక్రమం కింద తమిళనాడును సందర్శించడానికి ప్రణాళికను ఏర్పాటు చేయడం జరిగిందని, తమిళనాడు రాష్ట్రంలో మార్చి 23 నుంచి 25 వరకు టూర్ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సందర్శనలో చెన్నై, చెంగల్‌పట్‌లలో అమలు చేయబడిన ఉత్తమ పద్ధతులు అధ్యయనం చేయటం జరుగుతుందని, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, మెప్మా నుండి 10 మంది మహిళలు, అధికారుల బృందం ఈ సందర్శనలో పాల్గొంటుందని చెప్పారు. ఇది మహిళా లీడ్ యాక్టివిటీ కావున మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఒంగోలు మేయర్ జీ.సుజాత, ఉడా చైర్మన్ ఎస్.మీనా వెంకట్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పీ.సంపత్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, మిషన్ డైరెక్టర్ కిరణ్‌కుమార్‌లతో కలిసి ఈ కార్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యాక్రమంలో అదనపు కమీషనర్ కేవీ.సత్యవతి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ.రత్నావళి, యూసీడీ పీవో శకుంతల, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-తిరువూరు: గర్భిణీ స్త్రీలు, బాలింతలు పోషక విలువలున్న ఆహార ధాన్యాలను ఎక్కువగా తీసుకోవాలని తిరువూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏసిడిపివో జీ ఝాన్సీ సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో పోషకాహార పక్షోత్సవాల్లో భాగంగా గురువారం ఐసిడిఎస్ కార్యకర్తలు, డ్వాక్రా గ్రూప్ మహిళలకు చిరుధాన్యాల ప్రాధాన్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విటమిన్లు అధికంగా లభించే చిరుధాన్యాలను తీసుకుంటే పుట్టబోయే బిడ్డకు కూడా ఎటువంటి సమస్యలు రావని ఝాన్సీ తెలిపారు. అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. వెలుగు ఏరియా కోఆర్డినేటర్ రాజేశ్వరి, ఏపిఎం గురవయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాజేశ్వరి, చైతన్య భవాని, వెంకట కుమారి తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో దరఖాస్తుల

విశాలాంధ్ర-గంపలగూడెం : మండలంలోని పెద్ద కో మెర లోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో 6 ,11 తరగతిలో ప్రవేశం కోసం 7 ,8 తరగతులలో కాళీ సీట్ల భర్తీకి కోసం దరఖాస్తులు సేకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం .వెంకట లక్ష్మి గురువారం నాడు తెలియజేశారు. ఈనెల 27వ తేదీ నుంచి ఏప్రిల్ 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. పేద ఎస్సీ ,ఎస్టీ, బిసి ,మైనార్టీ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను మాత్రమే అడ్మిషన్ కోసం పరిగణిస్తామని చెప్పారు. దరఖాస్తులను హెచ్టి.టి.పి .ఎస్ ,ఏ.పీ .కే.జీ బీ.వీ ,ఏ.పీ. సి .ఎఫ్ .ఐ .ఎన్ .సైట్ ద్వారా దరఖాస్తులు పొందవచ్చునన్నారు . ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందజేయపడుతుందని తెలిపారు. సందేహాలు నివృత్తి కోసం 9966466797,9299855 18 నెంబర్లను సంప్రదించవచ్చని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం ప్రిన్సిపాల్ ఎం .వెంకటలక్ష్మి తెలియజేశారు.

ఉత్సాహంగా ఉగాది వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ : శోభాకృత్ నామసంవత్సర ఉగాది వేడుకలను కానూరులోని 80 అడుగుల రిసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వద్ద ఉన్న పింగళి వెంకయ్య మున్సిపల్ పార్కులో ఉత్సాహంగా జరిగాయి. పంచాగ శ్రవణం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డి.వి.సత్యనారాయణ, సలహాదారులు వి.ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.నాగేశ్వరరావు, కార్యదర్శి డాక్టర్ పి.విజయభాస్కర్, జాయింట్ సెక్రటర్సీ ఎన్ రామచంద్రరావు, టి.నరసారెడ్డి, కోశాధికారి ఎం.రంగారావు, కోఆర్డినేటర్ పి.సాంబశివరావు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సీఎమ్‌ఏ (ఐసీడబ్ల్యూఏ) లో మోడరన్ అకాడమీకి జాతీయ ర్యాంకులు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సీఎమ్‌ఏ (ఐసీడబ్ల్యూఏ) ఇంటర్ ఫైనల్ పరీక్ష ఫలితాలలో మోడరన్ అకాడమీ విద్యార్థులు జాతీయ ర్యాంకులుతో పాటు అనేక రికార్డులు సాధించారని మోడరన్ అకాడమీన ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ వినయ్ రంజన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత 36 సంవత్సారాలుగా రికార్డుల పరంపర కొనసాగిస్తూ, ఈ డిసెంబర్ 2022 పరీక్షా ఫలితాలలో కూడా మోడరన్ అకాడమీ విద్యార్థులు జాతీయ ర్యాంకులు సాధించారని తెలిపారు. ఫైనల్ లో కే. రంగనాథ్ జాతీయ స్థాయిలో 24 వ ర్యాంకు సాధించగా, భూపతిరాజు శ్రీరామ్ సీఎమ్‌ఏ ఫైనల్ లో 29 వ ర్యాంకు, కట్ట కుమార్ రాజు ఫైనల్ లో 41 వ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. మోడరన్ అకాడమీ అనుబంధ సంస్థ అయినా అన్నపూర్ణ మెమోరియల్ మోడరన్ డిగ్రీ కాలేజీ లో బీకాం చదువుతూ సీఎమ్‌ఏ కోర్ కోర్స్ పూర్తిచేసుకోవటం విశేషం అన్నారు. ఈ ఘనత జాతీయ స్థాయిలో మోడరన్ అకాడమీ విద్యార్థులు కైవసం చేసుకున్నారని తెలియజేశారు. ర్యాంకులు సాధించిన విద్యార్థుకలు అధ్యాపక బృందం, అభినందలు తెలియజేశారు.

సహస్ర చండీ యాగంలోపాల్గొననున్న శ్రీ శాంత రాజరాజేశ్వరీ మూకాంబికా పీఠం(చెన్నై) పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శాంత అమ్మ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శ్రీ రాజరాజేశ్వరి మూకాంబిక పీఠం (చెన్నై) పీఠాధీశ్వరి సద్గురు మాత పూజ్య శ్రీ శాంత అమ్మవారు విజయవాడలో జరుగనున్న సహస్ర చండీ యాగంలో పాల్గొంటారని శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు గురువారం శక్తి పీఠంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. చెన్నైలో మూగాంభీక పీఠంలో అమ్మవారి ని స్వయంగా కలిసి విజయవాడలో ఏప్రిల్ 27 నుండి మే 3 తేదీ వరకు జరిగే సహస్ర చండీ యాగ పూర్వక మహా కుంభాభిషేక మహోత్సవ ఆహ్వాన పత్రిక ను అందించామని అలాగే యాగం ప్రాంగణంలో 72 అడుగులు మహా చండీ మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఆ మాతాజీ కి వివరించగా ఆమె ఎంతగానో స్పందించారని తెలిపారు.

జిల్లాలో శరవేగంగా భూ సర్వే ప్రక్రియ : కలెక్టర్ ఎస్.డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా భూ సర్వే ప్రక్రియ తుది దశ పనులను వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు సీసీఎల్‌ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జీ.సాయి ప్రసాద్‌కు వివరించారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రీ సర్వే పనుల ప్రగతిపై సీసీఎల్‌ఏ కార్యాలయం నుండి స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయి ప్రసాద్, అదనపు కార్యదర్శి ఏఎండీ.ఇంతియాజ్ నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో నగరంలోని కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నుండి కలెక్టర్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియకు సంబంధించి సరిహద్దు రాళ్ళను పాతే ప్రక్రియ కూడా వేగంగా జరుగుతుందన్నారు. జిల్లాకు కేటాయించిన 23,383 సరిహద్దు రాళ్ళలో ఇప్పటికే 10 వేలకుపైగా రాళ్ళను పాతడం జరిగిందని, మిగిలిన వాటిని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు. రీసర్వే వివరాలను వెబ్‌ల్యాండ్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసే ప్రక్రియలో భాగంగా 14 గ్రామాలకుగాను ఇప్పటికే 6 గ్రామాల వివరాలను అప్‌లోడ్ చేయడం జరిగిందని, మిగిలిన 8 గ్రామాల వివరాలను త్వరితగతిన అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డ్రోన్‌ఫ్లైయింగ్ కార్యక్రమంలో భాగంగా 300 గ్రామాలకు 136 గ్రామాల్లో డ్రోన్‌ఫ్లైయింగ్ పూర్తి చేయడం జరిగిందని మిగిలిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీ ఎస్.నుపూర్ అజయ్, జిల్లా సర్వే అధికారి కే.సూర్యారావు పాల్గొన్నారు.

రైతులకు ఎటువంటి నష్టం లేకుండా పరిహారం

జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి విస్తరణకు అవసరమైన భూ సేకరణలో రైతులకు ఎటువంటి నష్టం లేకుండా పరిహారం చెల్లించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ తెలిపారు. విజయవాడ-ఖమ్మం గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి విస్తరణకు అవసరమైన భూ సేకరణకు సంబంధించి గురువారం విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జేసీ రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ భూ యజమానుల నుండి భూమికి సంబంధించి అంగికార పత్రాలను స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో సేకరించిన భూముల్లో రైతులకు ఎటువంటి నష్టం లేకుండా పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క రైతు నష్ట పోకుండా పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో భూ సేకరణ విభాగ సూపరింటెండెంట్ సీహెచ్.దుర్గాప్రసాద్, విజయవాడ రూరల్ తహాశీల్దార్ పీ.జాహ్నవి, డిప్యూటి తహాశీల్దార్ ఏ.రాజేష్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబందిత అధికారులను ఆదేశించారు. సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం కమిషనర్ పరిశీలించారు. కొత్తగా ఆఫీసు బిల్డింగ్ నిర్మాణ పనులు, చెత్త వేయింగ్(వే బ్రిడ్జి) పని తీరును పర్యవేక్షించి, ప్లాంట్ ఆవరణలో ప్రహరి గోడ ప్రక్కన ఏర్పాటు చేసిన గ్రీనరీని మొక్కలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్లాంట్ ఆవరణలో మిగిలిపోయిన సీసీ రోడ్లును వేయాలని ఆదేశించారు. ప్లాంట్‌లోని గోతులు, మొక్కల మధ్య నీరు నిలువకుండా పూర్తి స్థాయిలో మట్టి వేయాలని, గ్రీనరీని మరింత పెంపొందించుటకు చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్ కేవీ.సత్యవతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సత్యనారాయణ రావు, ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, ఏ.డి.హెచ్ శ్రీనివాసు, శానిటరీ ఇనస్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర భూ సర్వేపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-వీరులపాడు: పల్లంపల్లి, రామాపురం, దొడ్డ దేవరపాడు, వి అన్నవరం, గ్రామాలలో సమగ్ర భూముల రి సర్వే కార్యక్రమంలో భాగంగా రేపటినుండి సర్వే నిర్వహిస్తున్నట్లు రీ సర్వే ఏడి కే. సూర్యారావు గురువారం తెలిపారు. రీ సర్వే సందర్భంగా తహాశీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు, సర్వేలో నియమ నిబంధనలకు అనుగుణంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి అనుమానాలు ఇవ్వకుండా సర్వే నిర్వహించాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సరే డిప్యూటీ ఇన్స్పెక్టర్ రవీందర్ రావు, తహసీల్దార్ ఆశయ్య, డిప్యూటీ తహాశీల్దార్ ఆంజనేయులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివరామకృష్ణ, మండల గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల ప్రధానమంత్రి బీమా యోజన పాలసీ అందజేత

విశాలాంధ్ర-గంపలగూడెం : స్థానిక భారతీయ స్టేట్ బ్యాంక్ లో మండలంలోని చింతల నర్వగ్రామానికి చెందిన కంచె. భాస్కరరావు ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన పాలసీ గతంలో తీసుకోవడం జరిగింది కాగా అతను అకాల మరణం చెందటంతో భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్ తోట .బాబురావు భీమా సొమ్ము రెండు లక్షల రూపాయలు చెక్కును గురువారం నాడు కంచె. భాస్కరరావు భార్య కంచె. రమణ, కుమారుడు నరేంద్ర వర్మలకు అందజేశారు ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ మేనేజర్ బాబురావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కుటుంబం కోసం బ్యాంకుల ద్వారా అతి తక్కువ ప్రీమియంతో భీమా సౌకర్యాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్నారని ఖాతాదారులంతా ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ బి .ప్రసాద్ ,అకౌంటెంట్ ఎం. సత్య బుజ్జి, ఆర్ .వాణి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

రసాబసగా క్రీడా సంఘాల సమావేశం

- శాప్ అధికారులపై క్రీడా సంఘ నేతల ఆరోపణలు

- కేపీ రావు, సిద్ధార్థ రెడ్డి అనుచరుల మధ్య వాగ్వివాదం

విశాలాంధ్ర విజయవాడ స్పోర్ట్స్ : రాష్ట్ర స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్‌ల మధ్య ఉన్న సమస్యలు, అంతరాలను పరిష్కరించేందుకు, ప్రభుత్వం నుంచి ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి పలు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్స్ ప్రతినిధులు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మధ్య మాటల యుద్ధంతో గందరగోళంగా మారిన సమావేశం జరిగింది. గురువారం విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ (ఐజీఎంసీ) స్టేడియం ఆవరణలోని టేబుల్ టెన్నిస్ హాల్‌లో అన్ని రాష్ట్ర క్రీడలు, ఆటల సంఘాల ప్రతినిధులతో పర్యాటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధి శాఖ మంత్రి ఆర్కే రోజా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మరోసారి క్రీడా సంఘాల ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు సాప్‌తో తమ సమస్యలను వివరించారు. శాప్ అధికారులు మంత్రి, చైర్మన్‌లను తప్పుదోవ పట్టిస్తున్నారని, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు శాప్ నుండి ప్రోత్సాహకాలు, పెండింగ్ బకాయిలు మంజూరు చేయడం లేదని వారు ఆరోపించారు. 36వ జాతీయ క్రీడల పతక విజేతలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాల గురించి ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం (ఏపీఓఏ) ప్రధాన కార్యదర్శి ఆర్కే పురుషోత్తం తెలిపారు. అయితే ఏ ప్రాతిపదికన శాప్ క్రీడా సంఘాల ప్రతినిధులను సమావేశానికి ఆహ్వానించిందని మంత్రి రోజాను ఆయన ప్రశ్నించారు. అలాగే, తన ఏపీఓఏ కి భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) గుర్తింపు ఉందని స్పష్టం చేశాడు.ఈ మాటలతో ప్రత్యర్థి ఏపీఓఏ ప్రధాన కార్యదర్శి కేపీ రావు అభ్యంతరం వ్యక్తం చేయగా ఈ అంశం కోర్టులో పెండింగ్‌లో ఉందన్నారు. శాప్ అధికారులపై కూడా ఆరోపణలు చేస్తూ శాప్ చైర్మన్ సిద్ధార్థరెడ్డికి సంబంధించి 'హూ ఆర్ యు' అంటూ పదజాలం వాడారు.ఈ ఆరోపణలతో సాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి క్రీడా సంఘం ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీఓఏ యొక్క ప్రత్యర్థి గ్రూప్ కార్యదర్శి కేపి రావు గురించి అన్‌పార్లమెంటరీ పదాలను ఉపయోగించాడు. మరోవైపు బైరెడ్డి అనుచరులు కేపీ రావు వద్దకు దూసుకొచ్చి వాటర్ బాటిళ్లతో కొట్టి తోసేశారు.ప్రతిపాదిత సమావేశ లక్ష్యం గందరగోళంగా మారింది. సమావేశం యొక్క లక్ష్యం పక్కదారి పట్టింది. గంటకు పైగా సమావేశంలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియకపోవడంతో పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. టూరిజం, కల్చర్ అండ్ యూత్ అడ్వాన్స్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ జి వాణీ మోహన్ అందరినీ శాంతింపజేసే ప్రయత్నం చేసినా ఫలించలేదు. ఈ సమయంలో రాష్ట్ర పోలీసులు సమావేశ మందిరంలోకి ప్రవేశించి కేపీ రావును సమావేశం నుంచి తీసుకెళ్లారు.ఇంతలో, మంత్రి రోజా ఏపీఓఏ గ్రూపుల ప్రధాన కార్యదర్శులు అర్ కే. పురుషోత్తం, కేపి రావులను సమావేశ మందిరాన్ని ఖాళీ చేసి, ఆమె కార్యాలయ గదిలో కొద్దిసేపు వేచి ఉండాలని సూచించారు. విడివిడిగా మాట్లాడుతానని చెప్పి ఇద్దరూ మీటింగ్ హాల్ నుంచి బయటకు వెళ్లిపోయారు. అనంతరం మంత్రి రోజా, సాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి రాష్ట్రంలో క్రీడలు, క్రీడల అభివృద్ధికి సంబంధించిన సమస్యలు, ఇతర సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు.

54 క్రీడా సంఘాలకు సాప్ గుర్తింపు: రోజా

శాప్‌లో 29 క్రీడా సంఘాలకు గుర్తింపు ఉందని, మరో 24 సంఘాలకు సాప్ గుర్తింపు ఇవ్వనున్నట్లు మంత్రి ఆర్కే రోజా తెలిపారు. వివాదాలు ఉన్న క్రీడా, ఆటల సంఘాలు వీలైనంత త్వరగా కూర్చొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. క్రీడలు, ఆటల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. అలాగే, ఈ ఏడాది గోవాలో నిర్వహించనున్న జాతీయ క్రీడల్లో మరిన్ని పతకాలు సాధించాలని శాప్ లక్ష్యంగా పెట్టుకుందని ఆమె చెప్పారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇద్దరు, ముగ్గురు క్రీడా ప్రతినిధుల క్రీడలు, ఆటల అభివృద్ధి కుంటుపడిందన్నారు. సభ ప్రారంభం నుంచే ఆ వ్యక్తులు సభ లక్ష్యాన్ని ఛిద్రం చేసేందుకు ప్రయత్నించారని అన్నారు. క్రీడా సంఘాల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు.అయితే ఈ సమావేశంలో ఎవరు అసలైన పని చేస్తున్నారో గుర్తించామని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే క్రీడా సంఘాల ప్రతినిధులకు సూచించామని, వాటిని పరిష్కరించుకునేందుకు ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా మాతో కలవాలని సూచించారు.ఈ సమావేశంలో శాప్ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కె హర్షవర్ధన్, ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెరుకూరి సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ నెట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బూదోటి శివరాం, ఆంధ్రప్రదేశ్ బేస్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ దేవ్, ఉపాధ్యక్షులు, యు వి రాఘవులు, ఉమ్మడి కృష్ణా జిల్లాల బాక్సింగ్ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి బి.అర్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.